క్లుప్తంగా

చట్టాలపై అవగాహన అవసరం



నర్సాపూర్ కోర్టులో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్: మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో చట్టాలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కె.అనిత పలు చట్టాలను వివరించారు. భూ చట్టాలు, పోలీస్ చట్టాలు, ఆడపిల్లలకు ఆస్తిలో సమానవాటా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్‌కుమార్, ఎంపీఓ శ్రీనివాస్, కాగజ్‌మద్దూర్ పంచాయతీ కార్యదర్శి శైలజ, లీగల్ సర్వీసెస్ న్యాయవాదులు స్వరూపరాణి, రాజునాయక్, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల ప్రగతిపథం డైరీ ఆవిష్కరణ



పల్లె ప్రగతి డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, సర్పంచ్‌లు

హవేళీఘనపూర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ పల్లె ప్రగతి డైరీని మెదక్ ఎంపీపీ యమునజయరాంరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 2014 నుంచి 2023 వరకు చేపట్టిన అభివృద్ధి పనులను ముద్రించి పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మెదక్ మండల సర్పంచ్‌లు జానకిరాంరెడ్డి, సిద్దాగౌడ్, వికాస్, వెంకట్, సంగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

నిజాంపేట (మెదక్): మండలంలోని చల్మెడ గ్రామంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను జెడ్పీటీసీ పంజా విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆటలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పోటీలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.15 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.8 వేలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ రమేశ్, రామాయంపేట మండల బీజేపీ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

గీతా కళాశాలలో ఫ్రెషర్స్ డే



ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు తదితరులు

తూప్రాన్: పట్టణంలోని గీతా జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డేని ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకమని, ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో చైర్‌పర్సన్ పి.ఉష, కృష్ణ, ప్రసాద్, ప్రిన్సిపాల్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూల్చివేతలపై ఫిర్యాదు

శివ్వంపేట(నర్సాపూర్): ఎన్నో ఏళ్లుగా పట్టాభూమిలో నివాసం ఉంటున్న తమపై కొందరు ఆ భూమి మాదంటూ శనివారం దాడులకు పాల్పడ్డారని బాధితుడు రతన్‌సింగ్ వాపోయాడు. మండల పరిధి దొంతి పరిధిలోని సర్వేనంబరు 412ఈ2 లోని 30 గుంటల భూమిలో 30 ఏళ్ల క్రితం కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్నారు. శనివారం మూసాపేట్‌కు చెందిన నరేష్ అతడి అనుచరులు తమ ఇళ్లను కూల్చడంతో పాటు దాడికి పాల్పడినట్లు చెప్పాడు. బాధితుడు శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నరేష్ కూడా ఫిర్యాదు చేయడంతో ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవికాంత్‌రావు తెలిపారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

తూప్రాన్: మంత్రి హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పరోక్షంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వ్యాఖ్యలపై మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, పాలక వర్గం సభ్యులు ఖండించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రసంక్షేమం కోసం కృషి చేస్తున్న వ్యక్తిపై విమర్శలు చేయడం తగదన్నారు.

మొక్కలతోనే మానవాళి మనుగడ

కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం

కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రీకారం చుట్టారు. వృక్ష సంపదను పెంచి పర్యావరణాన్ని కాపాడదామని పిలుపునిచ్చారు. మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యమన్నారు.



నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటుతున్న కమిషనర్, కౌన్సిలర్లు



నర్సంపల్లి తండాలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ సబిత, సర్పంచ్ చత్రియా



వెల్దుర్తిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు



హవేళీఘనపూర్: ముత్తాయిపల్లిలో..



కౌడిపల్లి(నర్సాపూర్): రాయిలాపూర్‌లో..

నర్సాపూర్: స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని నర్సాపూర్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలో మొక్కలు నాటినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ శనివారం తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

◆ రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం నర్సంపల్లి పెద్దతండాలో శనివారం ఎంపీపీ చిందం సబిత, తండా సర్పంచ్ చత్రియానాయక్ మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, తండావాసులు పాల్గొన్నారు.

◆ అల్లాదుర్గం(మెదక్): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు మొక్కలు నాటాలని ఎంపీడీఓ శంకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అప్పాజిపల్లి, బహిరన్‌దిబ్బ గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న కోటి మొక్కల వృక్షార్చనలో మొక్కలు నాటారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత అందరిపై ఉందన్నారు.

◆ హవేళీఘనపూర్: కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ముత్తాయిపల్లి గ్రామంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి శనివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్వేత, ఎంపీడీఓ శ్రీరామ్, ఎంపీటీసీ రాజయ్య, గ్రామ వార్డు సభ్యులు యాదగిరి, లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని మంభోజిపల్లిలో మెదక్ ఎంపీపీ యమున జయరాంరెడ్డి వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటారు.

◆ కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నాయకులు మొక్కలు నాటారు. రాయిలాపూర్‌లో ఎంపీపీ రాజునాయక్, రైతుబంధు సమితి అధ్యక్షుడు సార రామాగౌడ్, ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్ కురుమ శేకులు మొక్కలు నాటారు. కౌడిపల్లిలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం తదితరులు మొక్కలు నాటారు.

◆ వెల్దుర్తి(తూప్రాన్): ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. చెర్లపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఎంపీఓ విఠ్ఠలేశ్వర్, ఏపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

◆ నిజాంపేట(మెదక్): కోటి మొక్కల వృక్షార్చనలో భాగంగా మండలంలోని నందిగామలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని సర్పంచ్ లద్ద ప్రీతి సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ రాజేందర్, ఎంపీటీసీ సురేశ్, కార్యదర్శి ఆరీఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

◆ చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటతో పాటు పలు గ్రామాల్లో శనివారం కోటి వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

◆ మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్‌లో ఎక్సైజ్ ఎస్‌ఐ మహ్మద్ అజీజ్, మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, నాయకులు వెంకట్‌రెడ్డి, భిక్షపతి, లాయిక్, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ టేక్మాల్(మెదక్): కార్యక్రమంలో టేక్మాల్ ఎంపీపీ చింత స్వప్నరవి, సర్పంచ్ సుప్రజ భాస్కర్, ఎంపీటీసీ నిమ్మ వాణి రమేష్, ఎంపీడీఓ భారతి, మండల సూపరింటెండెంట్ విష్ణు వర్ధన్, మండల కోఆప్షన్ సభ్యుడు మాజర్ తదితరులు పాల్గొన్నారు.

◆ పాపన్నపేట(మెదక్): కోటి వృక్షార్చనలో భాగంగా మండల పరిషత్ ,జూనియర్ కాలేజీ ఆవరణలో అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వరాచారి, సర్పంచ్ గురుమూర్తి, ఎంపీటీసీ శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ గౌస్, ప్రిన్సిపాల్ నర్సింలు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ చిలప్‌చెడ్(నర్సాపూర్): మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరానికి మనుగడ సాధ్యమవుతుందని ఎంపీపీ వినోదరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి అన్నారు. చిలప్‌చెడ్‌లో శనివారం ఎంపీడీఓ శశిప్రభ ఆధ్వర్యంలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కర్త రాజిరెడ్డి, ఏపీఓ శ్యాంకుమార్ పాల్గొన్నారు.

◆ పెద్ద శంకరంపేట(మెదక్): కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీఓ విఠల్ రెడ్డి, పేట ఈఓ వెంకటరాములు, వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, ఉప సర్పంచ్ దశరథ్ పాల్గొన్నారు.

◆ శివ్వంపేట(నర్సాపూర్): కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఎంపీడీఓ నవీన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, కార్యదర్శి రాఘవేంద్రచారి, నాయకులు సునందరెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా మార్చండి



నిరాహార దీక్షలు జేఏసీ నాయకులు

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంతోపాటు గతంలో మంజూరైన బీసీ గురుకుల పాఠశాల, సబ్ ట్రెజరీ కార్యాలయం, సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్, కార్యాలయాల సాధన జేఏసీ డిమాండ్ చేసింది. శనివారం చిల్వేర ఐబీ చౌరస్తాలో జేఏసీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం గతంలో బీసీ గురుకుల పాఠశాల మంజూరు చేసినా నాలుగేళ్లుగా సంగారెడ్డి జిల్లా చిన్న కంజర్ల గ్రామంలో అద్దె భవనంలో కొనసాగిస్తున్నారన్నారు. ఇక సబ్‌ట్రెజరీ కార్యాలయం మంజూరు చేసినా భవనం ఇవ్వకపోవడంతో ఏర్పాటు చేయడం లేదన్నారు. కోర్టును ప్రారంభించినా కొనసాగించడం లేదని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో అల్లాదుర్గం అభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రిలేదీక్షలో బసన్నగారి బల్‌రాం, మధు, బ్రహ్మం, శ్రీనివాస్, రాములు, సాయిలు, సిద్ధయ్య, సదానందం, భేతయ్య, మూసా పాల్గొన్నారు.



నూతన కలెక్టరేట్‌లో పేరుకుపోయిన చెత్తా చెదారం



అపరిశుభ్రంగా కొత్త కలెక్టరేట్

మెదక్ కలెక్టరేట్: ప్రారంభించిన కొద్ది రోజులకే కొత్త కలెక్టరేట్ అపరిశుభ్రంగా మారింది. ఈనెల 23వ తేదీన సీఎం కేసీఆర్ సమీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా అలంకరించిన పూలు, చెత్త, వాటర్ బాటిల్స్‌ను ఎక్కడికక్కడ కుప్పలు పెట్టారు. వాటిని తొలగించకపోవడంతో కార్యాలయానికి వచ్చిన వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఓటరు నమోదు తప్పనిసరి



రామాయంపేటలో ఓటరు నమోదు ఫారాలు అందజేస్తున్న తహసీల్దార్ రజనీకుమారి

రామాయంపేట(మెదక్): 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కుకోసం దరఖాస్తు చేసుకోవాలని రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారి సూచించారు. శనివారం రామాయంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో శని, ఆదివారాల్లో ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

◆ చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని మెదక్ ఆర్‌డీఓ రాజేశ్వర్ పరిశీలించారు. శనివారం చిన్నశంకరంపేట జెడ్పీపాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్ద నిర్వహిస్తున్న ఓటరు నమోదు కార్యక్రమంపై వివరాలను బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపతహసీల్దార్ మహేందర్‌గౌడ్ ఉన్నారు.

◆ శివ్వంపేట(నర్సాపూర్): 18 ఏళ్లు నిండిన వారు తప్పకుండా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని నర్సాపూర్ ఆర్‌డీఓ శ్రీనివాసులు సూచించారు. శనివారం శివ్వంపేటలో చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

◆ వెల్దుర్తి(తూప్రాన్): మండలంలో ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతోందని తహసీల్దార్ తులసీరాం అన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ కోసం ఏర్పాటుచేసిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుకునూర్, యశ్వంతరావుపేట, మన్నెవారి జలాల్‌పూర్‌లో కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించి బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు.

◆ నర్సాపూర్: ఓటరు నమోదుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి స్పందన లభించిందని నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డీఓ శ్రీనివాసులు అన్నారు. శనివారం పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు.

◆ పెద్దశంకరంపేట(మెదక్): 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ గ్రేస్‌బాయ్ మోడల్ స్కూల్ విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే సరి చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విఠల్ నాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం తొలగింపుపై ఫిర్యాదు



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రేగోడ్(మెదక్): అర్ధరాత్రి క్రీడా ప్రాంగణం తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని ఆర్.ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈశ్వరప్ప, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజేందర్ పాటిల్ తదితరులు డిమాండ్ చేశారు. శనివారం ఎంపీడీఓ సీతారావమ్మకు ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడారు. ఆర్.ఇటిక్యాలలోని క్రీడా ప్రాంగణంలో ఉన్న బోర్డులను రాత్రికి రాత్రి తొలగించి బీరప్ప ఆలయం పక్కనున్న కుంటను ధ్వంసం చేసి అక్కడ క్రీడా ప్రాంగణం బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. క్రీడా ప్రాంగణం ఉన్నచోట ప్లాట్లుగా వేసి విక్రయించేందుకు పథకం వేశారని ఆరోపించారు. గతంలోనూ పాఠశాల స్థలాన్ని అమ్ముకుని తిరిగి రిజిస్ట్రేషన్ చేశారన్నారు. గ్రామంలో కొందరు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ మాట్లాడుతూ క్రీడా ప్రాంగణం తొలగింపు విషయం ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సరోజన తదితరులు పాల్గొన్నారు.

మరింత మెరుగైన భోజనం

- అక్షయపాత్ర ఫౌండేషన్ పీఆర్‌ఓ సంగప్ప
- మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఆర్‌ఈఓ, ఎంఈఓ



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఆర్‌డీఓ అంబాదాస్ రాజేశ్వర్



సాక్షి ఫోకస్

చిన్నశంకరంపేట జెడ్పీపాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న అక్షయపాత్ర ఫౌండేషన్ పీఆర్‌ఓ సంగప్ప, ఎంఈఓ బుచ్యానాయక్

చిన్నశంకరంపేట(మెదక్): విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం మరింత నాణ్యతగా అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు అక్షయపాత్ర ఫౌండేషన్ పీఆర్‌ఓ వి.సంగప్ప తెలిపారు. శుక్రవారం సాక్షి పత్రికలో ప్రచురితమైన 'తినలేక..పస్తులుండలేక' కథనంపై అక్షయపాత్ర ఫౌండేషన్ పీఆర్‌ఓ, ఎంఈఓ బూచ్యయ్యనాయక్ స్పందించారు.

శనివారం చిన్నశంకరంపేట జెడ్పీపాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించడంతో పాటు విద్యార్థులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా సంగప్ప మాట్లాడుతు విద్యార్థులు తెలిపిన వివరాల మేరకు మరింత మెరుగైన భోజనం అందిస్తామన్నారు. అంతకు ముందు మెదక్ ఆర్‌డీఓ అంబాదాస్ రాజేశ్వర్, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థుల తెలిపిన వివరాలు కలెక్టర్ తెలియజేస్తామన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **శతాధిక వృద్ధురాలికి సన్మానం**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు సూర్యకాంతమ్మను శనివారం పలువురు నాయకులు సన్మానించారు. గ్రామానికి చెందిన లక్ష్మీటాకీస్ యజమాని సూర్యకాంతమ్మ శనివారం నాటికి 103 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. చేగుంట సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు వరుగంటి నాగరాజు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అయిత చంద్రమౌళి కుటుంబ సభ్యులు ఆమెను సన్మానించి కేకు కట్‌చేయించారు.

◆ **సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం**

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ సందడి నెలకొంది. శ్రావణ మాసం రెండో శనివారం సందర్భంగా దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. ఏర్పాట్లను ఈఓ సార శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ పర్యవేక్షించారు.

◆ **డాక్టరేట్ అందుకున్న అశోక్**

మెదక్ మున్సిపాలిటీ: కార్మిక సంఘాల ద్వారా జాగృతి సేవా సంస్థతో కలిసి సేవలందిస్తున్నందుకు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లిక అశోక్ డాక్టరేట్ అందుకున్నారు. తనకు డాక్టరేట్ రావడానికి సహకరించిన వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

◆ **అంగడిపై అవగాహన**

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యార్థులకు కూరగాయల అంగడిపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. శనివారం కౌడిపల్లి మండలం మనంతయపల్లితండా పాఠశాలలో హెచ్‌ఎం స్రవంతి, ఉపాధ్యాయుడు ప్రేంకుమార్ అంగడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ నాలుగో శనివారం నో స్కూల్ బ్యాగ్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగడిలో క్రయవిక్రయాలు, ఆదాయ ఆర్జన, ఆహారం తదితర అంశాలు వివరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ జీవుల, తండావాసులు పాల్గొన్నారు.

◆ **బాలల హక్కులు హరిస్తే..**

కొల్చారం(నర్సాపూర్): బాలల హక్కులను హరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సఖి కేంద్రం మెదక్ లీగల్ కౌన్సిలర్ నిర్మల హెచ్చరించారు. మండలంలోని ఎనగండ్ల ఉన్నత పాఠశాలలో సఖి, స్వార్డ్ సత్యం సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బాలల హక్కులపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమస్యలపై 181 హెల్ప్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **బాధ్యతల స్వీకరణ**

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండల డిప్యూటీ తహసీల్దార్‌గా బి.సింధూజ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె నర్సాపూర్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. రెవెన్యూ సమ్యలు తమ దృష్టికి తెవాలన్నారు.

నిజాంపేట(మెదక్): నిజాంపేట తహసీల్దార్‌గా సురేశ్‌కుమార్ నియమితులయ్యారు. ఈయన నిజామాబాద్ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేశారు. రెవెన్యూ సమస్యలు తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానన్నారు.

◆ **చేవేళ్లకు తరలిన కాంగ్రెస్ నేతలు**



నర్సాపూర్: చేవేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దళిత గిరిజన డిక్లరేషన్ బహిరంగ సభకు నర్సాపూర్ నుంచి తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంటు ఇన్‌చార్జ్ గాలి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తరలి వెల్లారు. పార్టీ జెండా ఊపి కాన్వాయ్‌ని ప్రారంభించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు ఆంజనేయులు, రవీందర్‌రెడ్డి తదితరులు వెళ్లారు.

వెల్దుర్తి(తూప్రాన్): చేవేళ్ళలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రజాగర్జన సభకు మండలం నుంచి సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు తరలినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి శనివారం తెలిపారు. చేవేళ్ళ సభ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఆత్మస్థైర్యం కలిగేలా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చేవెళ్ల ప్రజాగర్జన బహిరంగ సభకు శనివారం మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెల్లారు. వెళ్లినవారిలో కొట్టాల, దేవులపల్లి తదితర గ్రామాల నాయకులు ఉన్నారు.

◆ **ఆశా వర్కర్ల నిరసన దీక్ష**



పాపన్నపేట(మెదక్): పనికితగ్గ వేతనం చెల్లించాలంటూ ఆశావర్కర్లు శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు తమతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారన్నారు. డెలివరి కేసుల టార్గెట్ పూర్తిచేస్తేనే జీతం వస్తుందన్నారు. తమకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలన్నారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మణ్ బాబుకు వినతి పత్రం సమర్పించారు.

చిన్నశంకరంపేట(మెదక్): ఆశా వర్కర్స్‌కు ఫిక్స్‌డ్ వేతనం అందించాలని చిన్నశంకరంపేట మండల ఆశా వర్కర్లు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద తమ డిమాండ్లు నేరవేర్చాలని ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు దేవమ్మ పాల్గొన్నారు.

◆ **ఇన్‌చార్జి ఏఓగా శ్వేతకుమారి**

కౌడిపల్లి(నర్సాపూర్): మండల ఇన్‌చార్జి ఏఓగా కొల్చారం ఏఓ శ్వేతకుమారికి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు డివిజన్ ఏడీఏ పుణ్యవతి శనివారం తెలిపారు. ఏఓ స్వప్న సెలవుపై వెళ్లడంతో ఆమె స్థానంలో శ్వేతకుమారికి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు.